వర్షాకాలం ..చందానగర్ సర్కిల్ -21లో ప్రత్యేక టీంలు

చందానగర్: వర్షాకాలంలో ఎలాంటి విపత్తులు (వరద ముంపు, రోడ్లపై వర్షపు నీరు నిలిచిన, విద్యుత్ సరఫరాలో అంతరాయం, చెట్లు విరిగి పడ్డా, రోడ్డుపై గుంతలు ఏర్పడ్డ, ట్రాఫిక్ సమస్య)వచ్చిన వెంటనే ప్రత్యేక టీంలను సంప్రదించవచ్చు.

శేరిలింగంపల్లి జోన్ జోనల్ కమిషనర్ : హేమంత్ సహదేవ్‌రావు : 9154931424
చందానగర్ సర్కిల్ -21 ఉపకమిషనర్ : మోహన్‌రెడ్డి : 9000420691
సూపరింటెండెంట్ ఇంజనీర్ : శంకర్ : 8978026758
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ : ఇందిరాబాయ్ : 9963025505
చందానగర్ డీఆర్‌ఎఫ్ టీమ్-48 : 8712406829
వి.వెంకటేశ్వర్లు (మార్షల్) : 7606833322
బి.చరణ్ (ఎస్ఎఫ్ఏ) : 8712407181
ఏ.జయప్రకాష్, రీజినల్ ఫైర్ ఆఫీసర్ : 9949991088

కూరగాయల ధరలు

శేరిలింగంపల్లి: నల్లగండ్ల మార్కెట్‌లో... టమాట 30, పచ్చిమిర్చి 55 , బెండ 40, కాకర 60, దొండ 40, దోస 40, ఆలు 30, చామ 60, కీర 30, బీర 50, వంకాయ 40, గోకర 60, బీన్స్ 80, బీట్‌రూట్ 50, క్యాప్సికమ్ 80, క్యాబేజీ 25, క్యారెట్ 60, చిక్కుడు 80, ఉల్లి 30(కేజీ), ములక్కాయలు (3) 20 , క్యాలీఫ్లవర్ (1) 30, సొరకాయ (కేజీ) 20, అల్లం 70, వెల్లుల్లి 150.

త్వరలో అదనపు తరగతి గదులు ప్రారంభం

ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల భవనంలో గ్లాండ్ ఫార్మా పరిశ్రమ సహకారంతో ఏడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నిర్మించిన 15 అదనపు తరగతి గదులను త్వరలో ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల పటాన్‌చెరుకు మంజూరైన పాలిటెక్నిక్ కళాశాలకు శాశ్వత ప్రాతిపదికన తోషిబా కంపెనీ సహకారంతో ఆధునిక వసతులతో భవనం నిర్మించేందుకు ప్రతిపాదన సిద్ధం చేశామన్నారు. సోమవారం సాయంత్రం పట్టణంలోని జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాల భవనాలను ఆయన పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. త్వరలోనే ప్రతి గదికి ఫర్నిచర్ అందించనున్నట్లు తెలిపారు. అలాగే మండల పరిషత్, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలోనూ అదనపు తరగతి గదులు నిర్మించేందుకు నిర్ణయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు నాయక్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



గచ్చిబౌలి: కారు ఢీ కొనడంతో తీవ్ర గాయాలై ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్ఐ మహేష్ గౌడ్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఈ నెల 14వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో పటాన్‌చెరు నుంచి ఔటర్‌పై వచ్చిన స్కోడా కారు కోకాపేట్ జంక్షన్‌లో దిగింది. వట్టినాగులపల్లిలో ఎస్‌సీసీ ఫ్లైఓవర్ సమీపంలో నడుచుకుంటూ వెళుతున్న గుర్తు తెలియని వ్యక్తి(37)ని ఢీకొట్టింది. తీవ్ర గాయాలవడంతో మాదాపూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ ఆదివారం మధ్యాహ్నం 3.30 గంటలకు మృతి చెందినట్లు డాక్టర్లు తెలిపారు. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రికి తరలించామని సంబంధిత వ్యక్తులు గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ 8712568276 నంబర్‌లో సంప్రదించాలని పోలీసులు సూచించారు.

మందుబాబులకు జరిమానా

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ తెలిపిన వివరాల ప్రకారం.... ఆదివారం నిర్వహించిన డ్రైవ్‌లో 13 మందిని పట్టుకున్నట్లు చెప్పారు.పట్టుబడిన వాహనదారులను సోమవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపర్చగా 10 మందికి రూ. వెయ్యి, ముగ్గురికి రూ.1500 చొప్పున జరిమాన విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలిపారు.

పెండింగ్ పనులు పూర్తి చేస్తాం

ఆల్విన్‌కాలనీ: కాలనీల్లోని పెండింగ్ పనులు పూర్తి చేస్తామని పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేశ్ గౌడ్, ఇంజినీరింగ్, జలమండలి విభాగం అధికారులతో కలిసి ఇంద్రానగర్, సాయిచరణ్ కాలనీల్లో సోమవారం పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలన్నారు. జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఏఈ శ్రావణి, వర్క్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, జలమండలి వర్క్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఎస్ఆర్‌పీ సత్యనారాయణ, నాయక్, నాయకులు పాల్గొన్నారు.

బడిబాట.. లక్ష్యం 2 వేలు

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల చేరికపై దృష్టి

పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ



శేరిలింగంపల్లి మండల రిసోర్స్ సెంటర్‌కు చేరిన పాఠ్య పుస్తకాలు

శేరిలింగంపల్లి: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా చేపట్టిన బడిబాట కార్యక్రమం కొనసాగుతుంది. శేరిలింగంపల్లి మండల పరిధిలోని 59 ప్రభుత్వ పాఠశాలల పరిధిలో హెచ్‌ఎం, ఉపాధ్యాయులతో కలిసి బడిబాటలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్ళి విద్యార్థుల ఆరా తీసి ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలు, బోధన గురించి వివరిస్తున్నారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఈ ఏడాది మొదటిరోజే పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్‌ల పంపిణీ చేశారు. ఈ 2025–26 విద్యాసంవత్సరంలో కొత్తగా 2వేల మంది విద్యార్థులను చేర్పించడమే లక్ష్యంగా పనిచేయడం ఆరంభించారు.

శేరిలింగంపల్లి మండలంలో ప్రభుత్వ పాఠశాలలు

- మొత్తం పాఠశాలల సంఖ్య : 59
- ప్రాథమిక పాఠశాలలు : 43
- ప్రాథమికోన్నత పాఠశాలలు : 3
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు : 13
- ప్రభుత్వ స్కూల్స్‌లో ఉచిత పుస్తకాలు : 90 వేలు అవసరం కాగా ఇప్పటికే 70,287 అందుబాటులోకి వచ్చాయి.
- 6 నుంచి 10 తరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాల పంపిణీకి ఏర్పాట్లు చేశారు.
- విద్యార్థులకు అవసరమయ్యే రెండు జతల యూనిఫామ్‌లకు గాను ఒక జత వెంటనే ఇవ్వనున్నారు
- గత ఏడాది విద్యార్థుల సంఖ్య : 15,998

అన్ని సౌకర్యాలు ఉన్నాయి



మండల పరిధిలోని ప్రభుత్వ స్కూళ్లలో అన్ని ఏర్పాట్లు చేశాం . 2వేల మంది విద్యార్థులను చేర్పించాలని నిర్ణయించాం. అన్ని పాఠశాలల్లో ముఖ్యంగా నీటి వసతి, బాత్ రూమ్స్, ఎలక్ట్రికల్, చిన్నపాటి మరమ్మతులు అమ్మ ఆదర్శ కమిటీల ద్వారా చేయించాం. ఇంటింటికి వెళ్ళి బడి ఈడు చిన్నారులను బడికి పంపాలని తల్లిదండ్రులను కలిసి వారిని చైతన్య పరిచాం. తరచూ స్కూళ్ళను తనిఖీ చేస్తాం.

– కె.వెంకటయ్య, ఎంఈఓ, శేరిలింగంపల్లి

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

చందానగర్: హుడాకాలనీ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల కారణంగా మంగళవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ సుమన్ పేర్కొన్నారు.

- శాంతినగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 1.00 గంట వరకు సబ్‌స్టేషన్, శాంతినగర్, రఘుపతి రెడ్డి ఇంటి దగ్గర, కడిమి హాస్పటల్, హుడా కేఫ్ మెయిన్ రోడ్డు ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామన్నారు.
- హుడా కాలనీ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు హుడా కాలనీ, జాకబ్ బేకరి, వాటర్‌ట్యాంక్, పార్కు వెనకాల, ఎంఎంటీఎస్ స్టేషన్ రోడ్డు, ఆర్ఎస్ బ్రదర్స్ మెయిన్ రోడ్డు ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.

కొండాపూర్‌లో..

గచ్చిబౌలి: మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు కొండాపూర్ ఏఈ రంగా రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు గోల్డెన్ తులీప్ రోడ్డు 1,2,3,4,5, వెంకటరమణ టాటా మోటార్స్ లేన్, హైటెన్షన్ లేన్, మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్తగూడ తదితర ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.

- గచ్చిబౌలిలో...: ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు అట్లాంటిక్ అపార్ట్‌మెంట్స్, వీకర్ సెక్షన్ కాలనీ, ఓక్రిడ్జ్ స్కూల్ ఏరియాల్లో విద్యుత్ ఉండదని గచ్చిబౌలి ఏఈ వెంకట్ నారాయణరెడ్డి తెలిపారు.
- చిత్రపురి కాలనీ ఎల్ఐజీ, హెచ్ఐజీ, కైలాష్ స్కూల్, ఎంఐజీ తదితర ప్రాంతాలలో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని చెప్పారు.

చందానగర్‌లో..

- హఫీజ్‌పేట్ సబ్‌స్టేషన్ పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో ..
- సాయిరాం కాలనీ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఇండస్ట్రియల్ ఏరియా, ప్రజయ్ సిటీ, జనప్రియనగర్, నిఖిల్ సాయి అపార్ట్‌మెంట్స్, ముస్లిం బస్తీ, డబుల్ బెడ్‌రూమ్ అపార్ట్‌మెంట్స్, భాను టౌన్‌షిప్ కొంత భాగం ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు.
- కళ్యాణ్ గార్డెన్స్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 4.00 గంటల వరకు మాధవనగర్, అంబేద్కర్ నగర్ కొంత భాగం ప్రాంతాలలో..

చందానగర్ సెక్షన్ పరిధిలో...

- చందానగర్, పాపిరెడ్డి కాలనీ సబ్‌స్టేషన్‌ల పరిధిలో..
- మదీనాగూడ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు ఆర్టీసీ కాలనీ, మదీనాగూడ, ల్యాండ్ మార్కు రెసిడెన్సీ, మదీనాగూడ మెయిన్ రోడ్డు ఏరియాలలో..
- మార్కెట్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 10.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు సీఎం తోట, శిల్పా గార్డెన్స్ ఏరియా, వెంకటేశ్వర నగర్ కాలనీ ప్రాంతాలలో విద్యుత్ ఉండదన్నారు.

వేమనకాలనీ సెక్షన్ పరిధిలో...

మదీనాగూడ, వేమనకాలనీ సబ్‌స్టేషన్‌ల పరిధిలోని 11 కేవీ ఫీడర్ల పరిధిలో..

- శాంతినగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 9.00 నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు శాంతి నగర్, ఉషోదయ అపార్ట్‌మెంట్ రోడ్డు, ధర్మపురి టెంపుల్ రోడ్డు, దీప్తిశ్రీనగర్ రోడ్డు నంబర్ 14 నుంచి 25, ఆదర్శనగర్ ప్రాంతాలలో విద్యుత్ ఉండదని ఏఈ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. .
- భిక్షపతి ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు భిక్షపతి ఎన్‌క్లేవ్, జవహర్ కాలనీ రోడ్డు నెంబర్ 4,5,6, కైలాష్‌నగర్, శ్రీదేవి థియేటర్ దగ్గర, ఎస్వీస్ ఇన్ఫ్రా లిమిటెడ్ ఏరియాలలో..
- ఎస్టీపీ ప్లాంట్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2.00 నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు భవానీ పురం, రెడ్డి కాలనీ, వీకర్ సెక్షన్ కాలనీ, శంకర్ నగర్ ఏరియాలలో విద్యుత్ ఉండదన్నారు.

శేరిలింగంపల్లిలో..

శేరిలింగంపల్లి: 11 కేవీ బాపూనగర్ ఫీడర్ పరిధిలో.. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు బాపూనగర్, గోపీనగర్ ఏరియాల్లో విద్యుత్ ఉండదని నల్లగండ్ల ఏఈ వెంకట్‌నారాయణరెడ్డి తెలిపారు

- 11కేవీ నేతాజీనగర్ ఫీడర్ పరిధిలో.. మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు నేతాజీనగర్ ఏరియాలో విద్యుత్ ఉండదు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం



యూజీడీ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే గాంధీ, కార్పొరేటర్లు నాగేందర్, హమీద్‌పటేల్ తదితరులు

ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

గచ్చిబౌలి: శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి, కొండాపూర్ డివిజన్ల పరిధిలోని మసీదు బండ, సుమధుర , శ్రీరామ్‌నగర్ ఏబ్లాక్, రాఘవేంద్ర కాలనీలలో రూ.1.60 కోట్ల వ్యయంతో చేపట్టబోయే భూగర్భ డ్రైనేజీ పైప్‌లైన్ నిర్మాణ పనులకు ఆయన సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా పని చేస్తున్నామన్నారు. మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామన్నారు. మసీదుబండ సుమధురలో రూ.55 లక్షలతో, శ్రీరాంనగర్ ఏ బ్లాక్ కాలనీలో రూ.55 లక్షలతో, రాఘవేంద్రకాలనీలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టే యూజీడీ పనులతో చాలా వరకు డ్రైనేజీ సమస్యలు తీరుతాయన్నారు. కార్యక్రమంలో శేరిలింగంపల్లి, కొండాపూర్ కార్పొరేటర్లు రాగం నాగేందర్‌యాదవ్, హమీద్‌పటేల్, జలమండలి మేనేజర్ సందీప్, నాయకులు, కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని దత్తాత్రేయ కాలనీలోని శ్రీ సాయిబాబా ఆలయ 14వ వార్షికోత్సవంను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ పూజలో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నదానం చేశారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణగౌడ్, పిఎల్ ప్రసాద్, పోశెట్టి గౌడ్, నాగేష్ గౌడ్, జగదీష్, మధుసూదన్‌రెడ్డి, నిరంజన్‌గౌడ్, శంకర్‌గౌడ్, అశోక్, సత్యనారాయణ, మంజుల, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ కాలనీలుగా తీర్చిదిద్దుతా



రాంనరేష్‌నగర్‌లో సీవరేజ్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ శ్రీనివాసరావు

ఆల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ పరిధి రామ్‌నరేష్ నగర్ కాలనీ 5వ లైన్‌లో నూతనంగా నిర్మిస్తున్న సీవరేజ్ లైన్ పనులను కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు, కాలనీ అసోసియేషన్ సభ్యులు, హెచ్‌ఎండబ్ల్యూఎస్ సిబ్బంది, కాలనీవాసులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ ఆదర్శవంతమైన కాలనీలుగా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు. కార్యక్రమంలో హెచ్‌యండబ్ల్యూయస్ సూపర్‌వైజర్ నరేంద్ర పాల్గొన్నారు.

శంకుస్థాపన

రామచంద్రాపురం(పటాన్‌చెరు): రామచంద్రాపురం డివిజన్ పరిధిలో నెలకొని ఉన్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని కార్పొరేటర్ పుష్ప అన్నారు. సోమవారం డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్, జ్యోతినగర్‌లో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అశోక్‌నగర్‌లో పలుచోట్ల డ్రైనేజీ సమస్య ఉందని కాలనీవాసులు తన దృష్టికి తీసుకుని వచ్చారని త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శేషారెడ్డి, కాలనీవాసులు కలీం, ప్రమోద్ గౌడ్, పవన్, పాండు, రంగాచారి, వసంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వాణిజ్య నష్టాలు తగ్గించి ఆదాయం పెంపుపై దృష్టి



పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చీఫ్ మేనేజర్ రాజా రమేష్‌ను సత్కరించిన 'ఎస్కీ' డైరెక్టర్ రామేశ్వరరావు

రాయదుర్గం: విద్యుత్ సరఫరాలో నాణ్యతను పెంచి ప్రజల్లో విశ్వసనీయతను పెంచడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చీఫ్ మేనేజర్ హెచ్‌ఆర్‌డీ బెండపూడి రాజారమేష్ పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సహకారంతో కేంద్ర విద్యుత్‌శాఖ నిర్వహించే రీ వ్యాంప్డ్ డిస్ట్రిబ్యూషన్ సెక్టార్ స్కీమ్ (ఆర్‌డీఎస్‌ఎస్) కింద నిర్వహించే కార్యక్రమంలో దేశంలో వివిధ రాష్ట్రాల డిస్కంలలో పనిచేసే 2,500 మంది ఇంజనీర్లకు శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాణిజ్య నష్టాలు తగ్గించి ఆదాయాన్ని పెంచడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. 'ఎస్కీ' డైరెక్టర్ డా.రామేశ్వరరావు మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఉద్యోగుల్లో నైపుణ్యాన్ని పెంచడం వలన అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చన్నారు. పవర్ అండ్ ఎనర్జీ హెడ్ విద్యాసాగర్ మాట్లాడారు. కార్యక్రమంలో లడఖ్ పవర్ డెవలప్‌మెంట్, గోవా డిస్ట్రిబ్యూషన్ కంపెనీ, జమ్మూ డిస్ట్రిబ్యూషన్‌కంపెనీ, తమిళనాడు, తిరుపతి, ముంబాయి, హర్యానా విద్యుత్ శాఖల ఇంజనీర్లకు శిక్షణ ప్రారంభించారు. ఈ సమావేశంలో ఎస్కీ పవర్ అండ్ ఎనర్జీ విభాగం అధికారులు డాక్టర్ విద్యాసాగర్, శ్రీకాంత్, సరస్వతి ,అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వరదనీటిని ఎప్పటికప్పుడు తొలగించాలి

వెస్ట్ జోన్ జడ్సీ హేమంత్ వాసుదేవరావు



అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న వెస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్

గచ్చిబౌలి: వాటర్ లాగింగ్ పాయింట్ల వద్ద వర్షపు నీటిని ఎప్పటికప్పుడు తొలగించాలని శేరిలింగంపల్లి వెస్ట్ జోనల్ కమిషనర్ హేమంత్ వాసుదేవరావు అధికారులను ఆదేశించారు. సోమవారం వెస్ట్ జోనల్ కార్యాలయంలో హైడ్రా, ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. హైడ్రా బృందాలతో ఇంజనీరింగ్ అధికారులు సమన్వయం చేసుకోవాలని సూచించారు. శేరిలింగంపల్లి, చందానగర్, యూసుఫ్‌గూడ, ఆర్సీపురం, పటాన్‌చెరు సర్కిళ్లలో వర్షం వచ్చినప్పుడు ప్రధాన రహదారులపై భారీగా వరద చేరుతుందని తెలిపారు. నిర్దేశించిన ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలు సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. అధికారులు పర్యవేక్షిస్తూ ట్రాఫిక్‌కు అంతరాయం కల్గకుండా ఏర్పాట్లు చేయాలన్నారు.కార్యక్రమంలో ఎస్ఈ శంకర్, ఉప కమిషనర్లు, ఈఈలు, హైడ్రా అధికారులు పాల్గొన్నారు.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్: అధికారులు సమన్వయంతో సమస్యలను సత్వరం పరిష్కరించాలని ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అధికారులకు సూచించారు. మియాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చందానగర్ సర్కిల్ పరిధిలోని మాదాపూర్, మియాపూర్, హఫీజ్‌పేట్, చందానగర్ డివిజన్‌లలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై జీహెచ్‌ఎంసీ ఇంజినీరింగ్ విభాగం అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని అధికారులు సన్నద్ధం కావాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి వెంటనే తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తిచేయాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఈఈ ఇందిరాబాయి, డీఈ శ్రీదేవి, దుర్గా ప్రసాద్, ఏఈలు ప్రశాంత్, ప్రతాప్, సంతోష్‌రెడ్డి, సంతోష్ తదితరులున్నారు.

ప్రజావాణి.. 12 ఫిర్యాదులు

చందానగర్: చందానగర్ సర్కిల్ 21 కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని ఉపకమిషనర్ మోహన్‌రెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 9 వినతిపత్రాలు అందగా టౌన్‌ప్లానింగ్ 2, శానిటేషన్ 3, ఇంజనీరింగ్ 4 విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయన్నారు. సంబంధిత అధికారులకు సమస్యలను పరిష్కరించాలని డీసీ ఆదేశించారు. కార్యక్రమంలో ఏసీపీ నాగిరెడ్డి, ఇంజనీరింగ్, శానిటేషన్, యూబీడీ అధికారులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి సర్కిల్‌లో..

శేరిలింగంపల్లి: శేరిలింగంపల్లి సర్కిల్‌లో డిప్యూటి కమిషనర్ ప్రశాంతి అధ్యక్షతన జరిగిన ప్రజావాణిలో 3 ఫిర్యాదులు అందజేశారు. టౌన్‌ప్లానింగ్ విభాగానికే 3 ఫిర్యాదులు వచ్చినట్లు అధికారులు వివరించారు. కార్యక్రమంలో ఏసీపీ వెంకటరమణ, ఏఎంసీ శ్రవణ్ కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న డీసీ మోహన్‌రెడ్డి



శేరిలింగంపల్లి సర్కిల్ కార్యాలయంలో ..

పోరాటాలు ఉధృతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న గాదగోని రవి

మియాపూర్: ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. మియాపూర్ ఎంఏ నగర్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఎంసీపీఐయూ గ్రేటర్ హైదరాబాద్ జిల్లా కమిటీ సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...దేశంలో బీజేపీ మతోన్మాద రాజకీయం చేస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలను ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జూన్ 28న తహసీల్దార్ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం జరుగుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలపై అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా గ్రామ, వార్డు స్థాయిలలో ప్రజా ఉద్యమాలను పెద్ద ఎత్తున చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఎంసీపీఐయూ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, జిల్లా సహాయ కార్యదర్శి తుడుం అనిల్‌కుమార్, నాయకులు కర్ర దానయ్య, సుకన్య, తుకారాం నాయక్, కళావతి, విస్లావత్ దశరథ్ నాయక్, పుష్ప పాల్గొన్నారు.

నాసిరకం పనులు..



మియాపూర్ క్యాంపు కార్యాలయం రోడ్డులో విశ్వేశ్వరయ్య కాలనీ వద్ద..

మియాపూర్: అభివృద్ధి పనులపై పర్యవేక్షణ కొరవడడంతో నాణ్యత లోపిస్తోంది. లక్షలాది రూపాయలతో చేపడుతున్న అభివృద్ధి పనులు నాసిరకంగా ఉంటున్నాయి. దీంతో ఇబ్బందులు తప్పడం లేదు. లక్షలాది రూపాయలు వృథా అవుతున్నాయని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

- మియాపూర్‌లోని టాకీటౌన్ నుండి మియాపూర్ గ్రామం వెళ్లే రోడ్డులో పదిహేను రోజుల కిందట మ్యాన్‌హోల్ మరమ్మతులను చేపట్టారు. మ్యాన్‌హోళ్ల చుట్టు రోడ్డును తవ్వి సిమెంట్, కంకర వేసి బాగు చేశారు. సుమారు ఈ రోడ్డు వెంబడి 15 మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేపట్టారు. నాణ్యత పాటించకపోవడంతో 15 రోజులు గడవక ముందే కంకరతేలింది. ఇక వర్షంపడితే పూర్తిగా మ్యాన్‌హోళ్ల చుట్టూ గుంతలు పడే అవకాశముంది.
- మియాపూర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం రోడ్డులో విశ్వేశ్వరయ్య కాలనీ వద్ద అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను చేపట్టారు. రోడ్డు తవ్వి పైపులు వేశారు. ఇక్కడ నెల రోజుల కిందట మరమ్మతులు చేశారు. పనుల్లో నాణ్యత పాటించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షానికి సిమెంట్ పోయి గుంతలు ఏర్పడ్డాయి.
- ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోని కృషినగర్ వద్ద వేసిన సీసీ రోడ్డు పనుల్లో కూడా నాణ్యత పాటించకపోవడంతో పలుచోట్ల పగుళ్లు ఏర్పడ్డాయి.
- ప్రధానంగా అధికారులు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించడం లేదంటూ స్థానికులు విమర్శిస్తున్నారు.







మియాపూర్‌లోని టాకీటౌన్ రోడ్డులో మ్యాన్‌హోళ్ల వద్ద కంకర తేలిన దృశ్యాలు